క్లుప్తంగా

భవానీకి తెలుగు వెలుగు నంది పురస్కారం


పురస్కారం అందుకుంటున్న భవాని

మఠంపల్లి : మఠంపల్లికి చెందిన బ్రహ్మశ్రీ సోమయాజుల లక్ష్మీనృసింహశాస్త్రి కుమార్తె, పెదవీడు జడ్పీహెచ్‌ఎస్ తెలుగు ఉపాధ్యాయురాలు సోమయాజుల భవానీకి తెలుగు వెలుగు నంది పురస్కారం లభించింది. శనివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో జరిగిన వివేకానంద జయంతి ఉత్సవాల్లో ఆమె పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను విద్య, సేవారంగంలో చేస్తున్న కృషిని గుర్తించి సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ ఈ పురస్కారం అందజేసినట్లు తెలిపారు. భవానీని పలువురు కళాకారులు, ఉపాధ్యాయులు అభినందించారు.

నేటి నుంచి తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

హుజూర్‌నగర్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హుజూర్‌నగర్‌లోని మాధవరాయిని గూడెంలో 12వ తేదీ నుంచి 14 వరకు తెలుగు రాష్ట్రాల గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు మాధవరాయిని గూడెం యూత్ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ.20 వేల నగదు, రెండవ రూ.18 వేలు, మూడవ రూ.16 వేలు, నాలుగవ రూ.14 వేలు, ఐదవ బహుమతి రూ.13 వేలు, ట్రోఫీలు అందజేయనున్నట్లు తెలిపారు. బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫెండర్, బెస్ట్ ఆల్ రౌండర్, బెస్ట్ టీమ్‌కు ప్రత్యేక బహుమతలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు వివరాలకు 8099078951, 7893722840 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

చెస్ పోటీలు ప్రారంభం


ఎస్‌ఐ బాబును సన్మానిస్తున్న నిర్వాహకులు

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో గల శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం ఆవరణలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మండల స్థాయి సీనియర్స్, జూనియర్స్ చెస్ పోటీలను ఎస్‌ఐ పి.బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐని నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు, ఈఓ శంభిరెడ్డి, నాయకులు కె.వెంకటనారాయణ, సీతారామిరెడ్డి, రామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి హుస్సేన్‌రెడ్డి, లింగయ్యయాదవ్, రంజాన్, మట్టయ్య, సుధాకర్ రెడ్డి, నాగుల్‌మీరా, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు చీరలు పంపిణీ


ఆశా వర్కర్లను సన్మానించి చీరలు పంపిణీ చేస్తున్న చైర్మన్, వైస్ చైర్ పర్సన్

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న ఆశా వర్కర్లకు శనివారం ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్– అరుణ దంపతులు.. మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్ పర్సన్ అలక సరిత చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వేమూరి నాగవేణి, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, న్యాయవాది సుంకరి ప్రదీప్తి, సుబ్బారావు, పూర్ణ, తిరుపతమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దుస్తుల అందజేత


దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి పీఏసీఎస్ మాజీ చైర్మన్ దివంగత కుమ్మరికుంట్ల జగ్గయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అందజేసిన దుస్తులను మాజీ ఎంపీపీ కుమ్మరికుంట్ల లక్ష్మీవెంకటనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు, మాజీ సర్పంచ్ ఇరిగెల సీతారామిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొండేటి రామిరెడ్డి, ఆలయ ఈవో నాగెళ్ల శంభిరెడ్డి, నరేష్, దేవదానం, కిట్టయ్య, శ్రీను, రవి, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

గరిడేపల్లి : ప్రజాసంఘాల విలీన సభలను జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వెలిదండ గ్రామంలో ప్రజా సంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని ఆరోపించారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, వి.నరసింహారావు, కామళ్ల శ్రీను, రవి, రాజేశ్వరి, కనకారావు, అంజయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కూడారై ఉత్సవం


నేరేడుచర్ల : శ్రీకోదండ రామాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


కోదాడరూరల్ : వేణుగోపాలస్వామి ఆలయంలో..

మఠంపల్లి : ధనుర్మాసం సందర్భంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీమాన్ కుమ్మరికుంట్ల బదరీ నారాయణాచార్యులు, నరసింహాచార్యులు ఆధ్వర్యంలో గోదాదేవి అమ్మవారి తిరుప్పావై సేవాకాలం, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు కూడారై ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, మంగాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని ఆలయాల్లో కూడారై ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలను అర్చకులు వేదోక్తంగా పఠించారు. రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామిరి పల్లకీ సేవ, హనుమంత వాహన సేవ జరిపారు. టీచర్స్ కాలనీలోని శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో రంగవల్లులు దిద్ది దానిపై 108 పాయసం గిన్నెలతో స్వామివారికి నివేదించారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు గోపికలతో పాయసాన్ని ఆరగించిన వృత్తాంతాన్ని టీటీడీ ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ తిరుప్పావై ప్రచారకులు దామోదరాచార్యులు వివరించారు. వెంకటేశ్వర స్వామి భక్త మండలి మహిళలు అమ్మవారికి పూలు, పండ్లతో పాటు పసుపు, కుంకుమ, గాజులు, పూలు, కాటుకలతో సౌభాగ్యలక్ష్మి పూజ చేశారు. శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈఓలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


మఠంపల్లి : మట్టపల్లి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు, భక్తులు

తొగర్రాయిలో..

కోదాడరూరల్ : మండలంలోని తొగర్రాయిలో గల రుక్మిణీ సత్యభామ, గోదాదేవి సమేత శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ, గోదా అష్టోత్తర పూజ, తిరుప్పావై సేవాకాలం నిర్వహించి స్వామివారికి 108 గంగాళాల్లో పాయసం నివేదన చేశారు. నీరాజన మంత్రపుష్పం అనంతం భక్తులకు కూడారై ప్రసాదం, అమ్మవారి గాజులు, కుంకుమ అందజేశారు. సోమవారం గోదారంగనాథుల కల్యాణ మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు తెలిపారు. అర్చకులు విష్ణువర్ధన్‌చార్యులు, యాదా శ్రీనివాసరావు, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, పుల్లేశ్వరశర్మ, రాకేష్‌శర్మ, సింగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్లలోని శ్రీకోదండ రామాలయంలో శనివారం కూడారై మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 గంగాళాల్లో పాయసం నివేదించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఉపేంద్రశర్మ, వెంకటరమణశర్మ.. శ్రీకోదండ రాముడితో పాటు శ్రీగోదా రంగనాథ స్వామి ఉత్సవ విగ్రహాలను పూలు, పట్టు వస్త్రాలతో అలంకరించారు. అనంతరం భక్తులు పూజలు చేశారు. ఆలయ శాశ్వత ధర్మకర్త రాచకొండ రామచందర్‌రావు, కొణతం సత్యనారాయణరెడ్డి, కమిటీ సభ్యులు పులిజాల వెంకటరమణరావు, రాచకొండ నాగమాధవ్,


నడిగూడెం : కోదండరామస్వామి ఆలయంలో..

మురారిశెట్టి రమేష్, యడవల్లి వెంకట్‌రెడ్డి, రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఉప్పుల కృపాకర్ తదితరులు ఉన్నారు.

గరిడేపల్లిలో..

గరిడేపల్లి : మండల కేంద్రంలోని రామాలయంలో శనివారం కూడారై ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాలంలో పాయసం నింపి గోదాదేవి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సుదర్శనం శ్రీనివాసచార్యులు, రాజంచార్యుల ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకోదండరామ స్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవికి పాయసం నైవేద్యంగా సమర్పించి, పసుపు కుంకుమతో సారె పోశారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ భవ్వరిశెట్టి వెంకటరత్నం, పూజారి వరదాచార్యులు, సూర్యప్రకాశరావు, మహేష్, మోహన్, సత్యనారాయణ, రత్నం, భక్తులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీగోదా భూనీశా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, రామాలయంలో శనివారం కూడారై ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. 108 గిన్నెల్లో కూడారై పాయసాన్ని స్వామివారికి నివేదించారు. గోపూజ, నిత్యార్చన, తిరుప్పావై పాశుర విన్నపం, మంగళ నీరాజనం మంత్రపుష్పం నిర్వహించారు. అర్చకులు కొకపాక రాధాకృష్ణమూర్తి, భానుకిరణ్‌శర్మ, ఈఓ నాగేళ్ల శంభిరెడ్డి, నరగిరినాథుని రంగభట్టారాచార్యులు, తరుణ్ దత్తు, భక్తులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : గోదాదేవి అలంకరణలో చిన్నారులు


మేళ్లచెరువు : రామాలయంలో..


హుజూర్‌నగర్ : వేణుగోపాలస్వామి ఆలయంలో పల్లకీసేవలో పాల్గొన్న ఈఓ, పూజారులు, భక్తులు


గరిడేపల్లి : రామాలయంలో..

పద్మశాలి సంఘం కమిటీ ప్రమాణస్వీకారం


ప్రమాణస్వీకారం చేస్తున్న పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల శ్రీమార్కండేయ పద్మశాలీ నిత్య అన్నదాన సత్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్య వేదిక అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నం వీరమల్లు సమక్షంలో పద్మశాలీ సంఘం నియోజకవర్గ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడిగా గుర్రం మార్కండేయ, ప్రధాన కార్యదర్శి పిండిప్రోలు రామచంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా దీకొండ వెంకటేశ్వర్లు, నక్క వేణుగోపాల్, గుంటి శ్రీనివాస్, ఆనందం వెంకటేశ్వర్లు, గగుంటి యాదగిరి, కోశాధికారిగా రెబ్బ రమేష్, ప్రచార కార్యదర్శులుగా చంద్రయ్య, జి.శ్రీనివాస్, ఆర్.శ్రీనివాస్, జి.రవి, సహాయ కార్యదర్శులుగా బద్రి, సురేష్, ఎలమంద, రాజేందర్, గణేష్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం మేళ్లచెరువు పద్మశాలీ సంఘం ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాపోలు వీరమోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అన్నదాన సత్రం అధ్యక్షుడు నామని కుమారస్వామి, మిర్యాలగూడ, కోదాడ నియోజకవర్గాల సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశ్వర్లు, కొంగరి నరసింహారావు, జిల్లా నాయకులు దీకొండ లక్ష్మీనారాయణ, నరసింహ, శ్రీనివాస్, అంకయ్య, రామారావు, పుల్లారావు, రంగారావు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

చిలుకూరు : సంక్రాంతి పండుగ సందర్భంగా చిలుకూరులో శనివారం ఎఫ్ఎమ్‌సీ పురుగు మందుల కంపెనీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల : సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం నేరేడుచర్లలో వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ నిర్ణేతలు ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. న్యాయ నిర్ణేతలుగా జగని నర్సకుమారి, మురారిశెట్టి శ్రీదేవి, స్రవంతి వ్యవహరించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా పీఆర్‌ఓ గరిణె అరుణకుమారి, క్లబ్ జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్, జోన్ చైర్మన్ కందిబండ వాసంతి, గెల్లి లక్ష్మీనర్సింహారావు, కృష్ణ, సుమంత్, జ్యోతి, కవిత, చిత్తలూరి సత్యనారాయణ, నటరాజ్, రమేష్, వెంకటేశ్వర్లు, అశోక్, గోపాలకృష్ణ, మధు, సంధ్య, రాధిక, నర్మద, ధనమ్మ, శోభారాణి, రోజా ఉన్నారు.


నేరేడుచర్ల : ముగ్గులు పరిశీలిస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

స్వర్ణకారుల దుకాణాల్లో సోదాలు సరికాదు


అభివాదం చేస్తున్న నాయకులు

కోదాడరూరల్ : స్వర్ణకారుల దుకాణాల్లో దొంగ బంగారం పేరిట పోలీసులు సోదాలు చేయడం సరికాదని విశ్వకర్మ సంఘం రాష్ట్ర నాయకుడు కండోజు నరసింహాచారి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బులియన్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన విశ్వకర్మ చైతన్య సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు పోలోజు అంజి, బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అనంతారపు బ్రహ్మం, కందుకూరి ప్రదీప్, శంకరాచారి ఉన్నారు.

బీఆర్‌ఎస్ మహాధర్నాను జయప్రదం చేయాలి

గరిడేపల్లి : రైతు రుణమాఫీ, రైతు భరోసా, కౌలు రైతులకు, ఉపాధి హామీ కూలీలకు ఆర్థికసాయం వంటి పథకాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ నల్లగొండ కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించే బీఆర్‌ఎస్ రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్ శనివారం కోరారు. ధర్నాలో కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శనివారం హైదరాబాద్‌లోని బాచుపల్లికి చెందిన న్యాయవాది అరణ్య సౌరభ్ జాస్తి –బంగారు లక్ష్మి దంపతుల కుమారుడు అభిజ్ఞాన్ మోహన్‌కృష్ణ పుట్టిన రోజును పురస్కరించుకొని అన్నదానం నిర్వహించారు. సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ఆశ్రమ నిర్వాహకురాలు విజయమ్మ, జ్యోతి, ఏఎమ్మెస్సార్ ఆచార్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంతాపం

హుజూర్‌నగర్ : పట్టణంలో గోదాం హమాలీ యూనియన్ ఉపాధ్యక్షుడు గుంజా వెంకన్న తల్లి గుంజ వెంకటరమణ శనివారం మృతి చెందారు. ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, విజయ్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

గరిడేపల్లి : గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపీపీ కటికం ఆశారమేష్ అన్నారు. శనివారం పొనుగోడులో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నేలపట్ల వెంకటేశ్వర్లు, బత్తిని రాంబాబుగౌడ్, మచ్చ హుస్సేన్, గుర్వయ్య, గురుస్వామి, లింగస్వామి, ప్రభాకర్, రాజేష్, దాసరి శ్రీను, అందే వెంకటేశ్వర్లు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

50 ఫీట్ల రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మించాలి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని శిశు మందిర్ నుంచి ఆర్‌– 3 కాలువ వరకు పూర్తి స్థాయిలో 50 ఫీట్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని రోడ్డు పరిరక్షణ సమితి సభ్యులు కోరారు. ఈమేరకు శనివారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్ పర్సన్ అలక సరితకు వినతిపత్రం అందజేశారు. 50 ఫీట్ల రోడ్డు ఆక్రమణకు గురైందని, ఆక్రమణలను తొలగించాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సభ్యులు బట్టు మధు, రామస్వామి, విశ్వనాథం, భరత్, నారాయణగౌడ్, మారయ్య గౌడ్, సత్యనారాయణ, లీలా, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పంపిణీ చేశారు. కారెంగుల పాపయ్యకు రూ.60 వేలు, బాపనపల్లి చినకాశయ్య రూ.60వేలు, గుండెపంగు ముత్తయ్యకు రూ.28వేలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు, వెంకటనారాయణ, సీతారాంరెడ్డి, కె.రాంరెడ్డి, లింగయ్యయాదవ్, నరేష్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నడిగూడెం : మండల కేంద్రంలో 11 కేవీ విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సైదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ అభినందనీయం



వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన అతిథులతో నిర్వాహకులు

కోదాడ : రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలను కోదాడలో నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని తేజ టాలెంట్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ స్త్రీ, పురుష వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ఇలాంటి పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించడంతో పాటు పట్టణాలకే పరిమితమైన ఈ పోటీలను గ్రామీణ ప్రాతాల్లో నిర్వహించాలని కోరారు. ఈ పోటీలలో 120 వెయిట్ లిఫ్టర్లు పాల్గొన్నారని, ఆదివారం కూడా ఈ పోటీలు జరుగుతాయని తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మహబూబ్‌జానీ, ముత్తవరపు పాండురంగారావు, మేకల వెంకట్రావ్, కందుల కోటేశ్వరరావు, పుల్లారావు, జానకిరామయ్య, హనుమంతరాజు, శివ, కృష్ణమూర్తి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు దోహదం


పోటీలు ప్రారంభించి క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడుతున్న హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు

నేరేడుచర్ల : గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. శనివారం నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా చలసాని ఫౌండేషన్ అధినేత, ప్రవాస భారతీయుడు చలసాని రాజీవ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు చలసాని శ్రీనివాస్‌రావు, ఎస్‌ఐ రవీందర్‌నాయక్, నాయకులు జ్యోతిబాబు, లచ్చయ్య, రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, పల్లె పంగ నాగరాజు, మట్టయ్య, మాధవరావు, భాస్కర్ రావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వినోద్ తదితరులు ఉన్నారు.

పండుగకు ఊరు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

హుజూర్‌నగర్ : సంక్రాంతి పండుగకు ఊరు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని సీఐ చరమందరాజు, ఎస్‌ఐ ముత్తయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు పట్టణంలో ఆటోలో మైక్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఊరికి వెళ్లే వారు తమ అడ్రస్, ఫోన్ నంబర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలని, ఇంటి తాళాలు పూల కుండీలు, షూ రాక్స్, డోర్ మ్యాట్స్ కింద పెట్టవద్దని తెలిపారు. తాళాలు, విలువైన వస్తువులను వెంటే తీసుకెళ్లాలని వాహనాలను ఇంటి ఆవరణలో పార్క్ చేయాలని సూచించారు. ఇంటి డోరుకు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాని కోరారు. సీసీ కెమెరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలని, డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోవాలని తెలిపారు. ఊరు వెళ్తున్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దని కోరారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని, పోలీసులకు సహకరిస్తే చోరీలను నియంత్రించడం సులభమని వారు తెలిపారు.

సైన్స్‌ల్యాబ్ నిర్మాణ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న చైర్మన్, వైస్ చైర్ పర్సన్

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద మంజూరైన రూ.13 లక్షలతో చేపట్టిన సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్ పర్సన్ అలక సరిత శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అమరారపు లలిత, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, అమరారపు భరత్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

వడ్డే ఓబన్న ఆశయాలు సాధిద్దాం


ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

కోదాడరూరల్ : వడ్డెర కులస్తుల ఆరాధ్య నాయకుడైన వడ్డే ఓబన్న ఆశయాలు సాధిద్దామని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు వంటిపులి వెంకటేష్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 218వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వంటిపులి గోపయ్యతో కలిసి ఆయన ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలిదశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి ఎదురొడ్డి ప్రజల పక్షాన నిలిచిన పోరాట యోధుడు ఓబన్న అని కొనియాడారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చింతల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వేముల వెంకయ్య, వంటిపులి శ్రీను, బత్తుల ఉపేందర్, ఉప్పతల శ్రీనివాస్, ఒర్సు దుర్గారావు, బండ్ల దాసు, కోటేశ్వరరావు, బాలయ్య, శ్రీను, సూర్యం, రాము, వీరయ్య తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి


మేళ్లచెరువు : రోడ్డు భద్రత నియమాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న పరిశ్రమ అధికారులు, కార్మికులు


మఠంపల్లి : ప్రతిజ్ఞ చేస్తున్న సాగర్ సిమెంట్ పరిశ్రమ అధికారులు, కార్మికులు

మఠంపల్లి : ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సాగర్ సిమెంట్స్ పరిశ్రమ వీపీ ఎం.వీ.రమణమూర్తి అన్నారు. శనివారం మండలంలోని పరిశ్రమలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈనెల 17 వరకు రోడ్డు భద్రత ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలో పనిచేసే కార్మికులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం హెచ్‌ఆర్ హేమంత్, పరిశ్రమ అధికారులు సుబ్రహ్మణ్యం, ఆనంద్, తూడి వెంకటరెడ్డి, వి.వెంకటరెడ్డి, వి.కొండలు, కార్మికులు పాల్గొన్నారు.

'మైహోం'లో రోడ్డు భద్రత వారోత్సవాలు

మేళ్లచెరువు : మండల కేంద్రం పరిధిలోని మైహోం సిమెంట్ పరిశ్రమలో శనివారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మట్లాడుతూ.. ప్రతిఒక్కరు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం రోడ్డు భద్రతపై నియమాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జీఎం నాగేశ్వరరావు, నరేందర్, సేఫ్టీ డీజీఎం సూర్యనారాయణ, వేణు నాయుడు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ డిపోకే పరిమితమైన ఏసీ బస్సు



కోదాడ డిపోలో ఉంచిన ఏసీ బస్సు

కోదాడ : దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్నట్లు తయారయ్యింది కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజల పరిస్థితి. గత నెలలో కోదాడ ఆర్టీసీ బస్టాండ్ తనిఖీకి వచ్చిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడ డిపోకు ఏసీ రాజధాని బస్సును మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇచ్చిన హామీ ప్రకారం మరుసటిరోజే బస్సును కోదాడ డిపోకు పంపారు. ఈ బస్సు కోదాడ డిపో నుంచి బయలు దేరి హుజూర్‌నగర్ వెళ్లి అక్కడి నుంచి మళ్లీ కోదాడ మీదుగా హైదరాబాద్ తిరుగుతుందని, దీంతో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల వారికి సౌకర్యంగా ఉంటుందని మంత్రులు తెలిపారు. ఇంతవరకు బాగానే ఉన్నా నెల రోజులుగా ఆర్టీసీ అధికారులు సదరు బస్సును డిపోకే పరిమితం చేశారు. ఈ బస్సును ప్రారంభించడానికి ప్రజాప్రతినిధులు సమయం ఇవ్వడం లేదని నెల రోజులుగా నిలిపి ఉంచారని సమాచారం. ఈ నెల 9, 10 తేదీల్లో కోదాడ ఎమ్మెల్యే పట్టణంలో 20కి పైగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కానీ ఆర్టీసీ అధికారులు మాత్రం ఆమె ఈ బస్సును ప్రారంభించలేకపోయారు. పండుగకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడకు వచ్చే అవకాశం ఉందని కనీసం ఆ రోజైనా ఏసీ బస్సును ప్రారంభించేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన ప్రయాణికులు కోరుతున్నారు.